అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :11 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ ఆదివారం- 14 - సెప్టెంబర్- 2025

## భారత్‌పై 50 శాతం సుంకాలు విధించడం సాధారణ విషయం కాదు

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై 50 శాతం సుంకాలు విధించడం సాధారణ విషయం కాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు.

దీనివల్ల భారత్‌తో విభేదాలు ఏర్పడే పరిస్థితి వచ్చిందని చెప్పారు.



న్యూయార్క్: రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై 50 శాతం సుంకాలు విధించడం సాధారణ విషయం కాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. దీనివల్ల భారత్‌తో విభేదాలు ఏర్పడే పరిస్థితి వచ్చిందని చెప్పారు. శుక్రవారం ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. రష్యా చమురుకు భారత్ అతిపెద్ద వినియోగదారుగా మరిందని విమర్శించారు. ఆ దేశం నుంచి చమురు కొంటున్నందుకే న్యూఢిల్లీపై మిగతా..2లో

## ఈ ఐదు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.



హైదరాబాద్: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. అదేవిధంగా ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మిగతా..2లో

## వైసీపీ కార్యకర్తకు మంత్రి లోకేశ్ అభయ హస్తం



- ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు.
- వైసీపీ కార్యకర్త విజ్ఞప్తి మేరకు అతడికి సాయం అందించేందుకు ముందుకొచ్చారు.

అమరావతి, సెప్టెంబర్ 13: ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. వైసీపీ కార్యకర్తకు మంత్రి లోకేశ్ సాయం చేస్తానని అభయ హస్తం అందించారు. తాను ఆపదలో ఉన్నానని.. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా సహాయం అందించాలంటూ మంత్రి నారా

# బలపడిన అల్పపీడనం..
# ఏపీకి భారీ వర్ష సూచన..

- అల్పపీడనం ప్రభావంతో.. ఏపీలోని పలు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.
- పశ్చిమ మధ్య తీరానికి ఆనుకుని ఉన్న వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది.
- రాబోయే 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్ అంతట భారీ వర్షాలు పడేటువంటి ఆవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.



విశాఖపట్నం: పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర కోస్తా, దక్షిణ ఒరిస్సాను అనుకోని అల్పపీడనం కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావం వలన రాబోయే 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్ అంతట భారీ వర్షాలు పడేటువంటి ఆవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. పలు చోట్ల ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతాయని తెలిపారు. సముద్ర తీరం వెంబడి బలమైన మిగతా..2లో

## పార్టీ కేడర్‌తో సమావేశం..

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు



- రాష్ట్రంలో సంక్షేమ పథకలు అమలు చేస్తూ.. అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.
- అలాంటి వేళ.. ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు మొదలయ్యాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.
- ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ జనసేన పార్టీ శ్రేణులకు ఆయన కీలక సూచించారు.

# మణిపుర్ ప్రజలకు నేనున్నా
# శాంతితో అభివృద్ధి సాధ్యం

- మణిపుర్‌లో ప్రధాని మోదీ పర్యటన- రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభం
- దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని ఉద్ఘాటన



మిగతాది 2లో

ఢిల్లి : మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల్లో దశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలున్నాయని, ప్రస్తుతం ఇక్కడ శాంతి నెలకొంటోందని చెప్పారు. శాంతి ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

# ఆ గాయం జీవితాంతం వెంటాడుతుంది'..

'పిల్లలు అంటే మన భవిష్యత్తు. వారి రక్షణ అంటే మన భవిష్యత్తు రక్షణ.

- చిన్నారుల రక్షణను తమ ప్రజా ప్రభుత్వం ప్రధాన బాధ్యతగా భావిస్తోందని స్పష్టం చేశారు.
- "పిల్లల్లో పౌష్టికాహారం పెంపొందించేందుకు పరిశోధనలు జరిపి అంగన్వాడి మెనూలో మార్పులు చేశాము.



హైదరాబాద్ : హైదరాబాద్‌లోని హోటల్ పార్క్ ప్రాంగణంలో సీఐఐ, యంగ్ ఇండియన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాసూమ్ సమ్మిట్ 10వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై, మిగతా..2లో

## హరీష్ రావు, కేటీఆర్‌లకు బీజేపీలో చేరినట్లు నోటీసులు పంపిస్తాం..



- కేటీఆర్ మీ రాజకీయ శకం ముగిసిందని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.
- మోదీ మోక్షం కోసం కేటీఆర్ రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని ఆరోపించారు.
- కేటిఆర్, హరీష్ రావులు పార్టీని బీజేపీలో విలీనం చేయడానికి చూశారని కవిత చెప్పారని గుర్తు చేశారు.

# తెలంగాణలో ఐదు జిల్లాలకు
# అతి భారీ వర్ష సూచన

- రాష్ట్రంలో కొన్ని జిల్లాలకు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపిన వాతావరణ శాఖ
- 19 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచన



హైదరాబాద్ : తెలంగాణలోని ఐదు జిల్లాల్లో శనివారం అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్? వాతావరణ శాఖ తెలిపింది. మరో 19 జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నట్లు వెల్లడించింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 19 జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది. నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు మిగతా..2లో

## కొడంగల్ కు తరలించిన డెంటల్ కాలేజీని మళ్లీ తెచ్చుకుంటాం



- సిద్దిపేట బీడీఎస్ కాలేజీని కొడంగల్‌కు తరలించారంటూ హరీశ్ ఆగ్రహం
- తమ ప్రభుత్వం రాగానే కాలేజీని తిరిగి సిద్దిపేటకు తీసుకొస్తామని వ్యాఖ్య
- యువత డ్రగ్స్, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసలవుతున్నారని ఆందోళన

అమరావతి : సిద్దిపేటకు మంజూరైన బీడీఎస్ కళాశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొడంగల్‌కు తరలించుకుపోయిందని

మొదటి పేజి తరువాయి

## వైసీపీ కార్యకర్తకు మంత్రి లోకేశ్ అభయ హస్తం

జగన్ ఫ్యాన్స్ క్యాంపెయిన్ పేరుతో లోకేశ్‌కు వైసీపీ కార్యకర్త ట్వీట్ చేశారు. ఈ అభ్యర్థనపై మంత్రి లోకేశ్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కావాల్సిన సాయం తప్పక అందజేస్తానంటూ వైసీపీ కార్యకర్తకు ఆయన భరోసా కల్పించారు. సదరు పార్టీ కార్యకర్తకు సాయం అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలంటూ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా లోకేశ్ ఇవాళ(శనివారం) వెల్లడించారు. పార్టీలకు అతీతంగా వైసీపీ కార్యకర్తకు సాయం అందించేందుకు మంత్రి నారా లోకేశ్ ముందుకు రావడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

## కొడంగల్ కు తరలించిన డెంటల్ కాలేజీని మళ్లీ తెచ్చుకుంటాం

తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ కాలేజీని మళ్లీ సిద్దిపేటకు తీసుకొస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేటలోని వైశ్య భవన్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, ఒక సమాజ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందని, దానికి ఉపాధ్యాయులే కీలకమని అన్నారు. తాము సిద్దిపేటను ఒక ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దామని గుర్తుచేశారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులపై అత్యంత ప్రభావం చూపేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. రేపటి సమాజాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యత వారిపై ఉందని తెలిపారు. ప్రస్తుతం యువత డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ గేమ్స్ వంటి వ్యసనాల బారిన పడుతోందని హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. విద్య అనేది కేవలం ఉద్యోగాలు, ర్యాంకుల కోసమే కాకుండా, ఒక ఉత్తమ సమాజ నిర్మాణానికి ఉపయోగపడాలని అభిప్రాయపడ్డారు. విద్యార్థులను శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారుచేయడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని, గెలుపు ఓటములను తట్టుకునే స్ఫూర్తిని అవి అందిస్తాయని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా రంగంలో సిద్దిపేట జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. గురుపూజోత్సవం రోజున ప్రభుత్వం కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులనే కాకుండా ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా సత్కరించి వారి సేవలను గుర్తించాలని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఈ ఐదు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం

మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, రంగాగరెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు (గంటకు 30-40 కి.మీ.) వీస్తాయని వెల్లడించింది. ఇక హైదరాబాద్‌లో మధ్యాహ్నం వరకు పొడి వాతావరణం ఉంటుందని, మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## భారత్‌పై 50 శాతం సుంకాలు విధించడం సాధారణ విషయం కాదు

50 శాతం సుంకాలు విధించక తప్పలేదని వెల్లడించారు. నిజానికి అది చాలా పెద్ద చర్య అని, దానిని మామూలు విషయంగా భావించడానికి వీల్లేదని తెలిపారు. దీంతో భారత్‌తో విభేదాలు వచ్చాయని, అయినా నేను చర్యలు తీసుకున్నానని తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. రష్యా మిత్రమైన భారత్‌పై భారీగా సుంకాలు విధంచడం ద్వారా ఒకరకంగా మాస్కోపై చర్యలు తీసుకున్నట్లేనని చెప్పారు. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచంలోని వివిధ దేశాల మధ్య ఏడు యుద్ధాలను నివారించానని మరోసారి చెప్పుకున్నారు. అందులో భారత్-పాక్ యుద్ధం కూడా ఉన్నదని పునరుద్ఘాటించారు. ఎన్నో ఏండ్లుగా అపరిష్కృతంగా ఉన్న వాటిని కూడా పరిష్కరించానని వెల్లడించారు.

## హరీష్ రావు, కేటీఆర్‌లకు బీజేపీలో చేరినట్లు నోటీసులు పంపిస్తాం..

హైదరాబాద్: మాజీ మంత్రి కేటీఆర్‌కు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హరీష్ రావు, కేటీఆర్‌లు ప్రధాని మోదీని కలిశారని వ్యాఖ్యనించారు. వాళ్ళు బీజేపీలో చేరినట్లు వాళ్లకు కూడా తాము నోటీసులు పంపిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపీలు కలుస్తారని తెలిపారు. కేటీఆర్ స్థాయిని మించి రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసింది గాంధీ కుటుంబమని చెప్పారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంది కేసీఆర్ కుటుంబమని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఇవాళ(శనివారం) మీడియాతో మాట్లాడారు.. కేటీఆర్ మీ రాజకీయ శకం ముగిసిందని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ మోక్షం కోసం కేటీఆర్ రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్, హరీష్ రావులు పార్టీని బీజేపీలో విలీనం చేయడానికి చూశారని కవిత చెప్పారని గుర్తు చేశారు. మానసికంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం అయిందని స్పష్టం చేశారు. సీబీఐ విచారణ నుంచి తప్పించుకోవాలని మోదీ కాళ్ళు మొక్కి బయటపడాలని చూస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల గురించి రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడుతారని ప్రశ్నించారు. కేటీఆర్ ,హరీష్ రావు మోదీ దగ్గర మొకరిల్లడానికి, మళ్ళీ మోదీని కలువాలని చూసేది వాస్తవం కాదా..? అని నిలదీశారు. కేసీఆర్ పది ఏండ్లు పాలించి వందేండ్లకు సరిపడా దోచుకున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. స్పీకర్, ఎమ్మెల్యేల మధ్య నడుస్తున్న వ్యవహారమని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు చెప్పిన దాన్ని స్పీకర్ ప్రామాణికంగా తీసుకుంటారని తెలిపారు. తెలంగాణ వాది సుదర్శన్ రెడ్డి ఇండియా కూటమి నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తే సిగ్గు లేకుండా బీఆర్ఎస్ మద్దతు ఇవ్వలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశం ప్రధాని మోదీ, రాహుల్ గాంధీగా విడిపోయిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ దేశ భవిష్యత్తును, రాజ్యాంగాన్ని కాపాడాలని తపన పడుతున్నారని పేర్కొన్నారు. మోదీ ఓట్ చోరీ చేసి మూడో సారి అధికారంలోకి ఎలా వచ్చారో.. ఆధారాలతో సహా రాహుల్ గాంధీ బయటపెట్టారని తెలిపారు. ఓట్ చోరీ చేసి మోదీ దొరికిపోయారని ఆరోపించారు. సీబీఐ, ఈడీల మీద నమ్మకం లేదని రాహుల్ గాంధీ చెప్పారని మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. రాహుల్ గాంధీతో తాను కూడా ఏకీభవిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అందుకే కేటీఆర్ లాంటి వాళ్ళతో మోదీ మాట్లాడిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పజెప్పితే 48 గంటల్లో తెలుస్తామన్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసి, రాజ్యాంగం మార్చి మనువాద రాజకీయం చేయాలనుకున్న బీజేపీతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఫార్ములా ఈ కార్ రేసులో కేటీఆర్ అడ్డంగా దొరికిపోయిన దొంగ అని పేర్కొన్నారు. కేటీఆర్ ఖచ్చితంగా లోపలికి వెళ్తారని మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు.

## బలపడిన అల్పపీడనం.. ఏపీకి భారీ వర్ష సూచన..

గాలులు వీచే అవకాశం ఉందని మత్స్యకారులు వేటకు వెళ్ళకూడదని హెచ్చరించారు. పశ్చిమ మధ్య తీరానికి ఆనుకుని ఉన్న వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరంలో కేంద్రీకృతమై ఉందని అధికారులు స్పష్టం చేశారు. అల్పపీడనం ప్రభావంతో.. ఏపీలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. ప్రజలు దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## తెలంగాణలో ఐదు జిల్లాలకు అతి భారీ వర్ష సూచన

: అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్? వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవాళ ఆదిలాబాద్, నిర్మల్, సిద్దిపేట,రంగారెడ్డి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో వాతావరణ శాఖ ఆ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. కుమురం భీం, మంచిర్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కుమురం భీం, మంచిర్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నాగర్‌కర్నూల్, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలను అధికారులు జారీ చేశారు. సికింద్రాబాద్ పరిసర ప్రాంతాలలో వర్షం కురిసింది. చిలకలగూడ, సీతాఫల్?మండి, మారేడ్?పల్లి, బోయిన్?పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, ప్యారడైజ్, బేగంపేట్ ప్రాంతాలలో వర్షం కురిసింది. దీంతో రహదారులపై వర్షపు నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం కలిగింది. జాతీయ రహదారిపై భారీగా అలుగు : రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు జిల్లాల్లో వాగులు పొంగిపొర్లడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జలమయమైన ప్రాంతాలను అధికారులు పరిశీలించారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కటాక్షపూర్ చెరువు జాతీయ రహదారిపై భారీగా అలుగు పోస్తూ ఉండడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పంచాయతీ రాజ్? శాఖ మంత్రి సీతక్క కాన్వాయ్?కి సైతం తిప్పలు తప్పలేదు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్?తో కలిసి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. త్వరలోనే పరిష్కార మార్గాలు అన్వేషించి తక్షణ సహాయక చర్యలపై దృష్టి సారిస్తామని కలెక్టర్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు, మొరిపిరాల గ్రామాల మధ్యలో ప్రవహిస్తున్న బిక్కేరు వాగు ప్రవాహాన్ని ఆ జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. కెనాల్‌కు పడిన గండి : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లిలో కురిసిన భారీ వర్షానికి విశ్వనాథ కాలనీ వద్ద కెనాల్‌కు గండిపడింది. దీంతో సమీప పంట పొలాలను వరద ముచ్చెత్తింది. అధికారులు గండిని పూడ్చేందుకు సత్వర చర్యలు చేపట్టారు. ఎల్కతుర్తి మండలం గోపాలపురం గ్రామానికి చెందిన రామయ్య అనే వ్యక్తి జీలగుల గ్రామ వాగులో చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వాగు దగ్గరికి చేరుకొని తాళ్ల సాయంతో వాగులో చిక్కుకున్న బాధితుడిని క్షేమంగా బయటకి తీసుకువచ్చారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. ఆర్మూర్‌లోని కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో ఉరుములు మెరుపులతో భారీ వర్షం కారణంగా రహదారులన్నీ జలమయం అయ్యాయి.

# మణిపూర్ ప్రజలకు నేనున్నా- శాంతితో అభివృద్ధి సాధ్యం

మొదటి పేజి తరువాయి

మణిపూర్ ప్రజలకు తాను ఉన్నారని హామీ ఇచ్చారు. ఈ మేరకు మణిపూర్‌లోని జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. "మణిపూర్ ప్రజలారా మీ వెంట నేనున్నా. మీ వెంట భారత ప్రభుత్వం ఉంది. ఈ రాష్ట్రంలో 7 వేల కొత్త ఇళ్లు నిర్మిస్తున్నాం. ఇక్కడి ప్రజల మేలు కోసం కేంద్రం అన్ని చర్యలు తీసుకుంటోంది"

**- ప్రధాని మోదీ**




రాష్ట్రంలో రైల్వే, రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టులకు కేంద్రం బడ్జెట్ కేటాయింపులను పెంచిందని ప్రధాని మోదీ తెలిపారు. 2014 నుంచి మణిపూర్‌లో కనెక్టివిటీని మెరుగుపరచడంపై తాను ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. భారత్ త్వరలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని, అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి మూలకు చేరేలా చూడాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మణిపూర్ ధైర్యం, శౌర్యానికి నిలయంగా ఉందని ప్రశంసించిన ప్రధానమంత్రి, ఇంఫాల్ నుంచి రోడ్డు మార్గంలో చురాచంద్‌పూర్‌కు వెళ్లేటప్పుడు తనకు లభించిన ప్రేమను ఎప్పటికీ మరచిపోలేనని అన్నారు. తాను నిర్వాసితులతో మాట్లాడాని, ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారని చెప్పారు. కొత్త ప్రాజెక్టులు మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ పరంగా ప్రజల జీవితాలను మెరుగుపరుస్తాయని మోదీ పేర్కొన్నారు. కొద్దిసేపటి క్రితం ఈ వేదికపై రూ. 7,300 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశానని మోదీ వెల్లడించారు. అవి మణిపూర్ ప్రజల జీవితాలను, గిరిజన వర్గాల జీవితాలను మరింత మెరుగుపరుస్తాయని తెలిపారు. అయితే రూ.7,300 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేశారు. సమ్మిళిత, స్థిరమైన వృద్ధిపై తన ప్రభుత్వం దృష్టి సారించడంలో భాగంగా, రూ. 3,600 కోట్లకు పైగా విలువైన మణిపూర్ అర్బన్ రోడ్లు, డ్రైనేజీ, ఆస్తి నిర్వహణ మెరుగుదల ప్రాజెక్టుకు పునాది వేశారు. రూ.2,500 కోట్లకు పైగా విలువైన ఐదు జాతీయ రహదారి ప్రాజెక్టులు, మణిపూర్ ఇన్ఫోటెక్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్, రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది ప్రదేశాలలో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు .

### బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన మోదీ

అంతకుముందు చురాచంద్‌పూర్ జిల్లాకు చేరుకుని అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు మోదీ. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా, రెండేళ్ల తర్వాత ఇప్పుడు ప్రధాని మోదీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. దీంతో ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. అంతకుముందు మిజోరాంలో పర్యటించిన మోదీ, 8వేల70 కోట్లతో నిర్మించిన బైరాబి సైరాంగ్ రైల్వే లైన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 51 కిలోమీటర్ల పొడవైన ఈ కారిడార్ మిజోరాంను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తుంది. 153 వంతెనలు, 45 సొరంగాలు లైన్‌లో ఉన్నాయి. మోదీ ఉదయం లెంగ్‌పుయ్ ఎయిర్‌పోర్ట్ కు చేరుకున్నారు. ఐజ్వాల్‌లోని లమ్మువల్ గ్రౌండ్‌లో ఆయన ప్రసంగించాల్సి ఉంది. అయితే ప్రతికూల వాతావరణం కారణంగా ఆయన ఎయిర్‌పోర్ట్ నుంచే వర్చువల్‌గా ప్రాజెక్టులను ప్రారంభించారు.

### రెండు రైళ్లు ప్రారంభం

అంతకుముందు మిజోరాంలో పర్యటించిన మోదీ, 8వేల70 కోట్లతో నిర్మించిన బైరాబి సైరాంగ్ రైల్వే లైన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 51 కిలోమీటర్ల పొడవైన ఈ కారిడార్ మిజోరాంను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తుంది. 153 వంతెనలు, 45 సొరంగాలు లైన్‌లో ఉన్నాయి. మోదీ ఉదయం లెంగ్‌పుయ్ ఎయిర్‌పోర్ట్ కు చేరుకున్నారు. ఐజ్వాల్‌లోని లమ్మువల్ గ్రౌండ్‌లో ఆయన ప్రసంగించాల్సి ఉంది. అయితే ప్రతికూల వాతావరణం కారణంగా ఆయన ఎయిర్‌పోర్ట్ నుంచే వర్చువల్‌గా ప్రాజెక్టులను ప్రారంభించారు. మిజోరాం గవర్నర్ వికె సింగ్, సీఎం లాల్దుహోమా, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లమ్మువల్ గ్రౌండ్‌లో ఉన్నారు. ఐజ్వాల్-ఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్, సైరాంగ్, గువాహటి, కోల్‌కతా మధ్య మరో 2 రైళ్లను మోదీ ప్రారంభించారు. రోడ్ల విస్తరణ పనులు సహా ఏకలవ్య స్కూళ్లను మోదీ ప్రారంభించారు. రైల్వేలైన్ ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తుందని ఈ సందర్భంగా మోదీ తెలిపారు. విద్యా, సాంస్కృతిక, ఆర్థిక సంబంధాల బలోపేతం, ఉద్యోగాల కల్పన, పర్యాటక వృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల ఈశాన్య రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయాయని, కానీ బీజేపీ వల్ల ఈశాన్య రాష్ట్రాలు దేశ అభివృద్ధి ఇంజిన్‌లుగా మారాయని తెలిపారు. "2014 కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె వంటి నిత్యావసర వస్తువులపై 27 శాతం పన్ను ఉండేది. ఇవాళ వాటిపై కేవలం 5 శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ పాలనలో మందులు, పరీక్షా కిట్లు, బీమా పాలసీలపై భారీగా పన్ను విధించేవారు. అందుకే ఆరోగ్య సంరక్షణ ఖరీదైందిగా ఉండేది. సాధారణ కుటుంబాలకు బీమా అందుబాటులో లేదు. కానీ ఇప్పుడు ఇవన్నీ అందుబాటులోకి వచ్చాయి. కొత్త జీఎస్టీ రేట్లు క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు మందులను మరింత ధరలను తగ్గిస్తాయి. సెప్టెంబర్ 22 తర్వాత, సిమెంట్, నిర్మాణ సామగ్రి చౌకగా మారుతుంది. సంస్కరణల్లో భాగంగా చాలా హోటళ్లపై %+టూ% కేవలం 5శాతానికి తగ్గించాం" అని మోదీ తెలిపారు.

# పార్టీ కేడర్‌తో సమావేశం..

మొదటి పేజి తరువాయి

అమరావతి, సెప్టెంబర్ 13: రాష్ట్రం అభివృద్ధి దిశగా.. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్నామని అలాంటి వేళ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు మొదలయ్యాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ జనసేన పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. శనివారం అమరావతిలోని పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులను ఉద్దేశించి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల ముసుగులోనో.. యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో.. మరో మార్గంలోనో కులాలు మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని గత పదేళ్లుగా చూస్తున్నామని ఆయన వివరించారు. వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావరణానికి తావీయ వద్దంటూ పార్టీ శ్రేణులకు ఆయన హితవు పలికారు. అలాంటి ఆవేశాలు ప్రదర్శిస్తే కుట్రదారులు ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయన్నారు. ఆ క్రమంలో ఇటీవల మచిలీపట్నంలో చోటు చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ఆయన ఉదాహరణగా వివరించారు. ఒక యూట్యూబ్ ఛానెల్‌లో వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడారని చెప్పారు. అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి.. ప్రచారం చేయడం వెనక ఉన్న కుత్సిత ఆలోచనను మనం



పసిగట్టాల్సి ఉందని పార్టీ శ్రేణులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఈ అంశంపై చట్ట ప్రకారం కేసులు పెట్టి ముందుకు వెళ్ళాల్సి ఉందని సూచించారు. అంతేకానీ.. తొందరపడి మరో మార్గంలో వెళ్ళి ఘర్షణ పడటం ద్వారా సమస్య జటిలం అవుతుందని అభిప్రాయ పడ్డారు. కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకు వచ్చే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాల్సి ఉందంటూ పార్టీ శ్రేణులకు ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా ముందుకు వెళ్ళాలని జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతోపాటు కూమిటీలోని నేతలను సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ చానెల్స్ రూపంలోనో, విశ్లేషకుల ముసుగులోనో రెచ్చగొట్టే వారినీ, అభ్యంతరకర రీతిలో మాట్లాడే వారినీ భారత న్యాయ సంహిత ప్రకారం చట్టం ముందు నిలపాలని పేర్కొన్నారు. వీరి వెనక ఉండి.. వ్యవస్థీకృతంగా రెచ్చగొట్టి కుట్రలు చేసే వారిపైనా ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. అయితే మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ జరపాలంటూ ఇప్పటికే పార్టీలోని నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని వెల్లడించారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న వారికి నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని కూడా ఇచ్చానని వివరించారు. కుట్రలు చేసే వారి కుత్సిత నైజం కలిగిన పార్టీ, ఆ పార్టీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ రాజకీయ పార్టీలు సోషల్ మీడియా ముసుగులో అనుసరిస్తున్న వైఖరిపై జనసేన పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అప్రమత్తం చేశారు. వారు చేసే దుష్ప్రచారాన్ని ప్రజాస్వామ్య యుతంగా, చట్ట ప్రకారం తిప్పికొడదామని పార్టీ శ్రేణులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

# ఆ గాయం జీవితాంతం వెంటాడుతుంది'..

మొదటి పేజి తరువాయి



చిన్నారుల భద్రత మహిళల రక్షణ, పోషకాహారం, మహిళా సాధికారత వంటి కీలక అంశాలపై ప్రసంగించారు. చిన్నారుల రక్షణను తమ ప్రజా ప్రభుత్వం ప్రధాన బాధ్యతగా భావిస్తోందని స్పష్టం చేశారు. "పిల్లలు అంటే మన భవిష్యత్తు. వారి రక్షణ అంటే మన భవిష్యత్తు రక్షణ. పసి హృదయాల్లో నాటుకుపోయే భావనలే వారి జీవితాన్ని నిర్దేశిస్తాయి. చిన్నారి గాయపడితే ఆ గాయం జీవితాంతం వెంటాడుతుంది. అందుకే పిల్లలు నిర్భయంగా, స్వేచ్ఛగా, ధైర్యంగా జీవించే వాతావరణాన్ని కల్పించడం సమాజం మొత్తం బాధ్యత" అని ఆమె అన్నారు.

మానుకోటలో భారీ సైబర్ మోసం.!

మహిళా భద్రతపై మాట్లాడుతూ, ఈ నెల 22న మేధావులు, స్వచ్ఛంద సంస్థలు, ఉన్నతాధికారులు పాల్గొనే మహిళా సదస్సు నిర్వహిస్తున్నామని, వారి అభిప్రాయాల ఆధారంగా కొత్త మహిళా భద్రతా పాలసీ తీసుకురాబోతున్నామని ప్రకటించారు. చిన్నారుల పోషకాహారంపై దృష్టి సారిస్తూ, ఈ నెల 17 నుంచి అక్టోబర్ 16 వరకు రాష్ట్రవ్యాప్తంగా పోషణ మాసం నిర్వహించనున్నట్లు తెలిపారు. "పిల్లల్లో పౌష్టికాహారం పెంపొందించేందుకు పరిశోధనలు జరిపి అంగన్వాడి మెనూలో మార్పులు చేశాము. పౌష్టికాహారం ప్రాధాన్యతపై నెలరోజుల పాటు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాము" అని వివరించారు.

### దసరా పండగ వేళ అమెరికాలో ఉన్న తెలుగోళ్లకు కొత్త కష్టాలు.. ఆఫీస్ ల్లోనే మగ్గుతున్న పార్శిల్స్

లైంగిక నేరాల నియంత్రణలో కేవలం శిక్షలకే పరిమితం కాకుండా శిక్షణా కార్యక్రమాలు కూడా ఉండాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. "ఆడవారిని గౌరవించాలని తరగతి గదిలోనే నేర్పాలి. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలపై ఇళ్లలో, పాఠశాలల్లో, గ్రామాల్లో తప్పనిసరిగా చర్చ జరగాలి. తప్పు జరిగితే పిల్లలు ధైర్యంగా మాట్లాడే వాతావరణాన్ని కల్పించాలి" అని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ప్రాముఖ్యతను గుర్తుచేసిన ఆమె, 1975లో ఇందిరాగాంధీ ప్రారంభించిన ఈ వ్యవస్థ, ఇప్పుడు పోషకాహారంతో పాటు ఆరోగ్యం, ఆనందం, ప్రాథమిక విద్య అందిస్తున్నదని వివరించారు. చిన్నారుల అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. అలాగే డ్రగ్స్ నియంత్రణకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పోలీస్ శాఖలో ప్రత్యేక నార్కోటిక్స్ విభాగాన్ని ఏర్పాటు చేసి, నిఘాను పెంచినట్లు చెప్పారు.


### మెట్ పల్లిలో పట్టపగలే చోరీ

మహిళా సాధికారత ౖపై మాట్లాడుతూ, "మహిళా సంఘాలను బలోపేతం చేసి వారిని సామాజిక, ఆర్థికంగా బలపరచడం ద్వారా చిన్నారుల రక్షణను సుస్థిరం చేస్తున్నాం. అంబేద్కర్ చెప్పినట్లుగా మహిళా ప్రగతితోనే సమాజం అభివృద్ధి చెందుతుంది" అన్నారు. ప్రభుత్వ చర్యల గురించి మాట్లాడుతూ, హెల్ప్‌లైన్‌లు, కౌన్సెలింగ్, ప్రత్యేక బృందాల ద్వారా బాధిత చిన్నారులకు అండగా నిలుస్తున్నామని, పాఠశాలల్లో అమ్మాయిలకు స్వీయ రక్షణ శిక్షణ ఇవ్వడం జరుగుతోందని వివరించారు. మాసూమ్ కార్యక్రమంపై అభినందనలు తెలిపిన మంత్రి, "మీరు పది సంవత్సరాలుగా పిల్లల భద్రత కోసం చేస్తున్న కృషి ప్రశంసనీయం. సమాజంలో ఉండే మౌనాన్ని తొలగించి అమ్మాయిల భద్రతను చర్చించే వేదికను సృష్టించారు. మా ప్రజా ప్రభుత్వం మీతో కలిసి పనిచేసి ప్రతి చిన్నారి భయపడకుండా స్వేచ్ఛగా కలలు కనగల వాతావరణాన్ని నిర్మిస్తుంది" అని హామీ ఇచ్చారు.

# నేపాల్‌లో శాంతికి భారత్ కట్టుబడి ఉంది

### నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీలా కార్కీ- ప్రధాని మోదీ అభినందనలు

హింసాత్మక అల్లర్ల తర్వాత నేపాల్ తాత్కాలిక ప్రధానమంత్రిగా ఎన్నికైన జస్టిస్ సుశీలా కార్కీకి ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. పొరుగుదేశంలో శాంతి పునరుద్ధరణ, పురోగతితో పాటు నేపాల్ ప్రజల శ్రేయస్సుకు భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ మేరకు శనివారం ఉదయం మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అయితే సుశీలా కార్కీకి భారత్?తో మంచి అనుబంధమే ఉంది. ఉత్తర్?ప్రదేశ్‌లోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చదువుకున్న ఆమె, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో భారత్‌తో సంబంధాల గురించి మాట్లాడారు. ఆ సమయంలో మోదీ ప్రస్తావన రాగా, ఆయనకు ముందుగా నమస్కారం అని చెబుతానని అన్నారు. భారత ప్రధానిపై తనకు చాలా మంచి అభిప్రాయం ఉందని చెప్పారు. ఇరువురి మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని కార్కీ పేర్కొన్నారు. భారత్-నేపాల్ మధ్య సంబంధాలకు ఒక చరిత్ర ఉందని ఆమె తెలిపారు. భారత్ అన్ని సమయాల్లో నేపాల్‌కు అండగా ఉందని గుర్తుచేశారు. అయితే, వంటగదిలో గిన్నెలు ఉన్నచోట చప్పుడు సహజమే అన్న సుశీల కార్కీ, ఇప్పుడు కూడా అదే జరుగుతోందని వ్యాఖ్యానించారు. అయితే ఇరు దేశాల ప్రభుత్వాల మధ్య భిన్నాభిప్రాయాలు సహజమేనని తెలిపారు. కానీ రెండు దేశాల ప్రజల మధ్య మాత్రం ప్రేమపూర్వక సంబంధాలు ఉన్నాయని చెప్పారు. తమ బంధువులు, పరిచయస్థులు ఎంతోమంది ఆ దేశంలో ఉన్నారని కార్కీ వెల్లడించారు. ఈ



సందర్భంగా బెనారస్ యూనివర్సిటీలో చదువుకున్న రోజులను కూడా ఆమె గుర్తుచేసుకున్నారు.

### నేపాల్ పరిస్థితి ఎలా ఉంది?

అటు నేపాల్‌లో పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. రాజధాని కాఠ్‌మాండూ సహా దేశంలోని ఇతర ప్రాంతాల్లో విధించిన కర్ఫ్యూ, ఇతర ఆంక్షలను సైన్యం వెనక్కి తీసుకుంది. రోజువారీ పనులను చేసుకునేందుకు ప్రజలకు అనుమతిస్తున్నారు. కొన్ని రోజులుగా మూతపడి ఉన్న దుకాణాలు, కూరగాయలు మార్కెట్లు, షాపింగ్ మాళ్లు తెరుచుకున్నాయి. రోడ్లపై వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. కాలిపోయిన ప్రభుత్వ కార్యాలయాలకు మరమ్మతులు చేస్తున్నారు. ఆందోళనకారులు పారవేసిన వస్తువుల తొలగింపు కొనసాగుతోంది. కాగా, విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి అయిన జస్టిస్ సుశీలా కార్కీ శుక్రవారం 9.30 గంటలకు ఆమె ప్రమాణం చేసి, బాధ్యతలు చేపట్టారు. మహిళలెవరూ ఇంతవరకు నేపాల్‌కు ప్రధానిగా లేరు. ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన తొలి, ఏకైక మహిళగానూ జస్టిస్ సుశీల నిలిచారు. ఆపద్ధర్మ ప్రభుత్వం ఎవరి ఆధ్వర్యంలో ఏర్పడాలనే అంశంపై జెన్ జడ్ ఆందోళనకారులు, సైన్యాధిపతి, అధ్యక్షుడు పౌడెల్ మధ్య సుదీర్ఘ చర్చలు సాగాయి. జస్టిస్ సుశీల పేరును ఆందోళనకారులు ప్రతిపాదించారు. ఆ చర్చల్లో ఒప్పందం మేరకు తొలి క్యాబినెట్ సమావేశంలోనే ఆమె పార్లమెంటు రద్దుకు సిఫార్సు చేయాల్సి ఉంది. దీంతో కొద్దిమంది మంత్రులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఆమె. ఆ వెంటనే కేబినెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఒప్పందం మేరకు పార్లమెంటు రద్దు చేశారు. 2026 మార్చి 21వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. అందుకు గాను ఇప్పటికే ఏర్పాట్లు మొదలయ్యాయి. సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై, అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో కొత్త సారథిని ఎన్నుకునేందుకు జనరేషన్-జెడ్ ఉద్యమకారులు ప్రయత్నాలు చేశారు. రేసులో మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి సహా కాఠ్‌మాండూ మేయర్ బాలేంద్ర షా, విద్యుత్తు బోర్డు మాజీ సీఈవో కుల్మన్ ఘీషింగ్ పేర్లను పరిశీలించినప్పటికీ, చివరకు మాజీ చీఫ్ జస్టిస్ వైపే మొగ్గు చూపారు.

# సంపాదకీయం

## తగ్గింపులు సరే, క్షమాపణలు ఏవీ

కేంద్ర ప్రభుత్వానికి తుదకు వివేకోదయమయింది. ఈ సెప్టెంబర్ 3న ప్రభుత్వం విస్తృత శ్రేణి వస్తువులు, సేవలపై పన్ను (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్) రేట్లను హేతుబద్ధీకరించి, తగ్గించింది. శుభం. జీఎస్టీ ఇప్పుడు 'గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్' భావన (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే అనేకానేక పరోక్ష పన్నులను ఒకే ఒక పన్నుగా సమైక్యపరచడం)కు సన్నిహితంగా ఉన్నది, సందేహం లేదు. పలువురు రాజకీయవేత్తలు, ఎంతో మంది వ్యాపారవేత్తలు, వివిధ సంస్థలు, (నాతో సహా) వ్యక్తులు ఎందరో వస్తు సేవల పన్ను అనేది గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్ వలే ఉండాలని ఎనిమిదేళ్లుగా వాదిస్తూ వస్తున్నారు. ఆగస్టు 2016లో రాజ్యాంగ (122వ సవరణ) బిల్లుపై పార్లమెంటులో చర్చ జరిగినప్పుడు రాజ్యసభలో నేను ఆ చర్చలో పాల్గొన్నాను. ఆనాటి నా ప్రసంగంలోని కొన్ని భాగాలను ఉటంకించడం అప్రస్తుతం కాదు. నేను ఇలా అన్నాను: "వస్తు సేవల పన్నును అమలుపరచాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని తొలుత అధికారికంగా ప్రకటించింది డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వమేనన్న వాస్తవాన్ని ఆర్థికమంత్రి అంగీకరించినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. 28, ఫిబ్రవరి 2005న ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగంలో జీఎస్టీని తొలిసారి ప్రకటించారు. వస్తుసేవల పన్నులో నాలుగు ప్రధాన అంశాలు ఉన్నాయి....." "122వ రాజ్యాంగ సవరణ బిల్లులోని చాలా ముఖ్యమైన విషయాన్ని తరచి చూడదలుచుకున్నాను. మనం పరోక్ష పన్ను గురించి వ్యవహరిస్తున్నామన్న విషయాన్ని దయచేసి మరచిపోవద్దు. పరోక్ష పన్ను అనేది నిర్వచనం రీత్యా ఒక తిరోగామి పన్ను (పన్ను మొదట్లో చెల్లించేది ఒకడు. అంతిమంగా దాని భారాన్ని భరించేది మరొకడు అయినప్పుడు ఆ పన్నును పరోక్ష పన్ను అంటారు). ఏ పరోక్ష పన్ను అయినా ధనికులు, పేదలు ఒకే రీతిలో చెల్లించేదిగా ఉంటుంది.... ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు నివేదిక ఇలా పేర్కొంది: 'అధికాదాయమున్న దేశాలలో సగటు జీఎస్టీ రేటు 16.8 శాతం. భారత్ లాంటి మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా ఇప్పుడిప్పుడే ఆవిర్భవిస్తున్న భారత్ లాంటి దేశాలలో సగటు జీఎస్టీ రేటు 14.1 శాతం'. ప్రపంచ వ్యాప్తంగా 190కు పైగా దేశాలలో జీఎస్టీ అనేది ఏదో ఒక రూపంలో ఉన్నది. అది సగటున 14.1 శాతం%-%16.8 శాతం మధ్య ఉన్నది...." "పన్నురేట్లను మనం తక్కువగా ఉంచవలసిన అవసరమున్నది. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాల ప్రస్తుత ఆదాయాలను పరిరక్షించి తీరాలి... 'రెవెన్యూ తటస్థ రేటు' (రెవెన్యూ న్యూట్రల్ రేట్ %-% జీఎస్టీ వ్యవస్థలో సంస్కరణ తరువాత ప్రభుత్వం సేకరించే మొత్తం పన్ను ఆదాయం మునుపటిలాగే ఉండేందుకు దోహదం చేసే ప్రామాణిక పన్ను రేటు)ను కనుగొనడం ద్వారా ప్రభుత్వాల ప్రస్తుత ఆదాయాలను కాపాడాలి... ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో సహా ఆర్థిక నిపుణులతో సంప్రతింపులు, సమాలోచనలతో రెవెన్యూ తటస్థ రేటు 15 నుంచి 15.5 శాతంగా ఉండాలనే నిర్ణయానికి వచ్చారు. దరిమిలా ప్రామాణిక పన్నురేటు 18శాతంగా ఉండాలని సూచించారు. ప్రధాన ఆర్థిక సలహాదారు నివేదిక నుంచి గ్రహించే కాంగ్రెస్ పార్టీ ఆ ప్రామాణిక పన్ను రేటు 18 శాతం ఉండాలని కోరిందని నేను మళ్లీ చెప్పుతున్నాను..." "ప్రజల శ్రేయస్సు కోసం వారి తరపున ఎవరో ఒకరు మాట్లాడాలి కదా. ప్రజల పేరిట నేను అడుగుతున్నాను: మీ ప్రభుత్వ ప్రధాన సలహాదారు సిఫారసు చేసిన రేటునే అమలుపరచండి. ప్రామాణిక పన్ను రేటు 18 శాతం మించకుండా చూడండి... ప్రామాణిక పన్ను రేటు 18 శాతంగా ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాలు పరిరక్షించబడతాయని ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు తన నివేదికలో సుసంగతంగా వాదించారు. అది ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతుంది. పన్ను చెల్లింపు ఎగవేతలను నివారిస్తుంది. దేశ ప్రజలందరికీ అంగీకారయోగ్యంగా ఉంటుంది. వస్తువులు, సేవలపై మీరు 24 నుంచి 26 శాతం పన్ను వసూలు చేయదలుచుకుంటే అసలు జీఎస్టీ బిల్లు తీసుకురావడమెందుకు?...." "అంతిమంగా ఒక పన్ను బిల్లులో పన్నురేటు ఎంత అనేది స్పష్టంగా పేర్కొనాలి. 70 శాతానికి పైగా వస్తువులు, సేవలకు వర్తించే జీఎస్టీ రేటు ఎట్టి పరిస్థితులలోను 18 శాతానికి మించకూడదని మా పార్టీ తరపున, నా తరపున గట్టిగా, స్పష్టంగా కోరుతున్నాను. అలాగే తక్కువ జీఎస్టీ రేటు, డీ మెరిట్ రేటు (వినియోగదారుల ఆరోగ్యానికి హానికరమైన, ప్రతికూల సామాజిక పరిణామాలకు కారణమయ్యే పొగాకు ఉత్పత్తులు, చక్కెర పానీయాలు మొదలైన వాటి వాడకాన్ని నిరుత్సాహపరిచేందుకు సదరు సరుకులపై ప్రభుత్వం విధించే ప్రత్యేక పన్ను రేటు)ను ఆ 18 శాతం ప్రామాణిక రేటు ప్రాతిపదికన నిర్ణయించాలి".

## విద్వేషాలను పెంచే హత్య




ఆయనేమీ అమెరికా ప్రభుత్వంలో కీలక పదవి నిర్వహిస్తున్నవాడు కాదు. కనీసం రాజకీయ నాయకుడు కూడా కాదు. కానీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు సైద్ధాంతిక ఉపకరణాలు అందిస్తున్నవారిలో... 'అమెరికాను మళ్లీ మహోత్కృష్టంగా మారుద్దాం' (మాగా) ఉద్యమానికి తోడ్పడుతున్నవారిలో అతి ముఖ్యుడు. మూడు పదుల వయసు లోని మితవాద క్రియాశీల కార్యకర్త చార్లీ కిర్క్‌ను యూటా వ్యాలీ విశ్వవిద్యాలయంలో బుధవారం దుండగుడు కాల్చి చంపిన వైనం ఇప్పుడు అమెరికాను ఊపిరాడకుండా చేస్తోంది. ప్రముఖులను, ఉన్న పదవుల్లోని వారినీ భౌతికంగా నిర్మూలించాలని చూసే సంస్కృతి అమెరికాకు కొత్తగాదు. కానీ ఈమధ్య అది పెరిగింది. ట్రంప్ ఎన్నికల ప్రచార సభల్లో ఆయనపై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగాయి. మిన్నెసోటా ప్రతినిధుల సభ స్పీకర్ ఎమెరిటా మెలిసానూ, ఆమె భర్తనూ ఇటీవలే కాల్చి చంపారు. అమెరికాలో తుపాకుల పరిశ్రమ పలుకుబడి అధికం. తుపాకి సంస్కృతిని రద్దుచేయటం మాట అటుంచి, కనీసం పరిమితులు విధించాలని చూసినా తీవ్ర వ్యతిరేకత వస్తుంది. తుపాకి కలిగివుండటం పౌరుల హక్కని, దాన్ని రద్దు చేయటమంటే జీవించే హక్కును కాలరాయటమేనని వాదిస్తారు. రిపబ్లికన్ పార్టీలో ఇలాంటివారు ఎక్కువున్నా, డెమాక్రటిక్ పార్టీలో కూడా తక్కువేం లేరు. కిర్క్ తుపాకులకు అనుకూలం. దానిపై ఒక విద్యార్థి ప్రశ్నకు జవాబు చెబుతుండగానే ఆయన హత్యకు గురయ్యారు. అమెరికాలోనే కాదు... ప్రపంచ వ్యాప్తంగా అసహనం పెరిగింది. ఒక అంశంపై వాదం, ప్రతివాదం సంస్కృతి కనుమరుగవుతోంది. వినాలన్న యోచన లేదు. ఉన్నా వాదనకు జవాబు చెప్పలేక, అతనికి/ఆమెకు దురుద్దేశాలు అంటగట్టడం, అభాండాలేయటం, దౌర్జన్యానికి దిగటం పెరిగింది. ఏకీభవించకున్నా ఆ వాదనను గౌరవించాలన్న స్పృహ కొరవడింది. ఒక విశ్వాసాన్ని కలిగివున్న వ్యక్తిని హతమార్చినంత మాత్రాన ఆ విశ్వాసాన్ని నిర్మూలించటం అసాధ్యం. కానీ దురదృష్టవశాత్తూ దీన్ని నమ్ముకునే ధోరణి ప్రబలుతోంది. కిర్క్ డ్రాపౌట్ అన్న మాటేగానీ అసాధారణ ప్రతిభావంతుడు. కేవలం 18 యేళ్ల వయసులోనే 'టర్నింగ్ పాయింట్ యూఎస్ఏ' సంస్థ నెలకొల్పి తన మితవాద భావాలను బలంగా చెప్పగలిగే ఉపన్యాసకుడిగా రూపొందాడు. ఖజానా బాధ్యతాయుత నిర్వహణ, స్వేచ్ఛాయుత మార్కెట్లు, పరిమిత పాలనా వ్యవస్థ తదితర అంశాలపై విద్యాసంస్థల్లో ఉపన్యాసాలిచ్చాడు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడైనప్పుడే 22 ఏళ్ల వయసులో 'మాగా' ఉద్యమానికి అంకితమై పనిచేశాడు. విద్యార్థులు అధిక సంఖ్యలో ఓటర్లుగా నమోదై రిపబ్లికన్లకు ఓటేయటం వెనక కిర్క్ కృషిని గురించి చెబుతారు. అరిజోనా వంటి డెమాక్రటిక్ ప్రభావిత ప్రాంతం రిపబ్లికన్ల వైపు మొగ్గటంలో అతనిపాత్ర ప్రధానమైనది. మహిళలు, గర్భస్రావాలు, ట్రాన్స్‌జెండర్లు తదితర అంశాల్లోఅతని వైఖరిని చాలామంది జీర్ణించుకోలేరు. జాతి, మత, వర్ణ, లింగ వివక్షను నిషేధించే 1964 నాటి పౌర హక్కుల చట్టం పెద్ద తప్పిదమని కిర్క్ భావన. భారతీయులకు కిర్క్ తీవ్ర వ్యతిరేకి. 'శ్వేత జాతీయులకు ఉద్యోగాలు రావాలి... మీరంతా ఖాళీ చేసి పొండి' అని పిలుపునిచ్చాడు. తన భావాలపై ప్రశ్నించవచ్చంటూ కాలేజీలు, వర్సిటీల సందర్శన మొదలు పెట్టాడు. ఆ భావాలను పూర్వపక్షం చేస్తే అతని వాదన బలహీనపడుతుంది. కానీ భౌతిక దాడికి దిగటం వల్ల కిర్క్ భావాల బలం పెరుగుతుంది. ఈ మరణం ఎలాంటి పర్యవసానాలకు దారితీస్తుందో సామాజిక మాధ్యమాల్లోని వ్యాఖ్యలే చెబుతాయి. 'మనది యుద్ధం. కిర్క్ నేలకొరిగిన యుద్ధ వీరుడు. వ్యక్తిగత భేదాలు పక్కనబెట్టి ఒక్కటై పోరాడాలి' అని మితవాద వ్యూహకర్త స్టీవ్ బేనన్ పిలుపునిచ్చారు. 'మనల్ని ప్రశాంతంగా బతకనీయకపోతే మనకున్న ప్రత్యామ్నాయాలు రెండే%-% పోరాడటం లేదా మరణించటం' అని ఎలాన్ మస్క్ అన్నారు. 'వామపక్షవాదులారా... మనం సంభాషించుకుందాం లేదా యుద్ధానికి దిగుదాం. మీ నుంచి మరో బుల్లెట్ బయటికొస్తే ఇక ఆఎంపిక మిగలదు' అని నటుడు జేమ్స్ వుడ్స్ హెచ్చరించారు. ఏదేమైనా ఈ వాతావరణంలో అక్కడివారే కాదు... వలసపోయినవారూ అప్రమత్తంగా ఉండక తప్పదు.

## కోయల జీవన గళం

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసీలు ఏ భాషలో పాట పాడినా... మనకు వినిపించే వారి తొలి మాట 'రేలా'. ఆదివాసీలలో ఒక తెగ అయిన కోయ గిరిజనుల సంప్రదాయ పాటలను రేల పాటలు అంటారు. రేల అంటే జలరేలా అని నిగూడార్థం.

### రాజు ప్రాణం నిలిపిన కోయ వైద్యం

### చాకిరీలన్నీ మావే.. అయినా సొంత ఇల్లే ఉండదు

రేల పాట ఏవిధంగా పుట్టుకొచ్చిందంటే... పూర్వం ఒకానొక ప్రాంతానికి రాజుగా 'నాగేంద్రుడు' ఉండేవాడు. అతని వీపు మీద రాచపుండు (క్యాన్సర్ పుండు) పుట్టింది. రాజు గొప్ప గొప్ప వైద్యులను పిలిపించుకొని వైద్యం చేయించుకున్నప్పటికీ ఫలితం శూన్యం. ఈ బాధ నుండి విముక్తి చేసేవారి కోసం దేశం అంతటా గాలించి, వైద్యులను తీసుకురావాలని భటులను రాజు ఆదేశించారు. వారు కోయజాతులు ఉన్న దట్టమైన అటవీ ప్రాంతానికి వెళ్లారు. కోయలను కలిసి తాము వచ్చిన విషయం తెలిపారు. ఆ పుండుకు మందు మాకు తెలుసునని కోయలు చెప్పారు. దయచేసి తమ రాజుగారి తీవ్రమైన పుండు బాధనుండి విముక్తుడిని చేయవలసిందిగా ప్రాధేయపడ్డారు భటులు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోయ జాతుల వారి సహజ గుణం. సుగుణం కూడా.

### న్యాయవాద విద్య... భవిష్యత్తుకు బాట!

### ప్రాణాలు పోసిన రేల జలధార

ఏడు రోజుల్లోనే ఆ రాచపుండు బాధ నుండి సంపూర్ణమైన విముక్తిని పొందాడు రాజు తనను బాధనుండి విముక్తున్ని చేసినందుకు బహుమతిగా "నా రాజ్యంలో సగం భాగం తీసుకోవాలని కోరగా.. వారు రాజ్యాలు, భూములు, ధనధాన్యాలు ఏవీ వద్దని రాజ సన్నిధిలో ఉన్న సంగీత మేళవాయిద్యాలు, సన్నాయిలు ఇస్తే చాలని అడిగి తీసుకెళ్లారు. ఆ రాజ్యం నుండి తమ ప్రాంతములకు కోయవారు పయనమయ్యారు. మార్గమధ్యలో వారికి బాగా దాహం వేసింది. ఇక నీరు లేకపోతే బ్రతకలేని పరిస్థితికి వస్తారు. అందరిలో ఒక పెద్దాయన కంటికి ఒక నీటి జల కనిపించింది. తన దాహాన్ని తీర్చుకొని వెంటనే ఆకుదొప్పలలో నీరు తీసుకొని కోయల దగ్గరకు వెళ్ళి కొంచెం కొంచెం దాహాన్ని తీరుస్తాడు. అక్కడి నుండి నెమ్మదిగా అందరూ ఆ నీటి జల



(ధార) కాడికి చేరుకొని పూర్తిగా దాహాన్ని తీర్చుకొని సేదతీరుతారు.


### పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించాలి!

### రేలా రేరేల రేలా రేలా..

ఈరోజు మనమందరం బతకగలిగామంటే ఈ జలనీరే కారణం. ఈ నీటి జల ఎక్కడి నుండి వచ్చింది చూద్దామని ఒకరివెంట ఒకరు నీటి జలను వెతుక్కుంటూ.. పై ప్రాంతానికి పయనించారు. అక్కడ ఒక 'రేల' వృక్షం కనబడింది. దాని వేర్ల క్రింది నుండి 'జల' ప్రవహించడం గమనించారు. మనందరికీ పునర్జన్మనిచ్చింది ఈ రేలచెట్టు అని గుర్తించారు. రేల చెట్టు క్రింది నుండి వచ్చిన నీటి జల ఇదేనని ఆనందంతో "రేలా రేరేల రేలా రేలా..... జల రేల" అని పాట పాడుతూ తమ ప్రాంతానికి చేరుకుంటారు కోయవారు. అందుకే కోయవారికి పునర్జన్మనిచ్చి తమ జీవితాలకు వెన్నెల కాంతులు ప్రసాదించిన రేలచెట్టును, దాని నుండి వచ్చిన నీటి జలను పొగుడుతూ, నాట్యం చేస్తూ రేల పాట పాడుతుంటారు. ఇప్పటికీ రేల చెట్టు వున్నచోట నీటిజల ఉండటం శాస్త్రీయత కూడా. అందుకే ఈ పాట కోయవారి సంప్రదాయ జాతి గీతంగా మారింది. ఈ రేల గీతం నేటి వరకు అందరి నోటా జానపదంగా వినిపిస్తుంటుంది.

## ఆధారాల్లేని అవినీతి

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన 665 పేజీల నివేదికలో ఎక్కడా ఫలానా వాళు ఇంత లంచం ఇవ్వడం వల్ల ప్రాజెక్టు డిజైన్ మార్చేశారని గాని, ఇంత డబ్బు చేతులు మారడం వల్ల ప్రాజెక్టులో నాణ్యత లోపించిందని గాని, కాంగ్రెస్ ఆరోపిస్తున్నట్టుగా కేసీఆర్ రూ.లక్ష కోట్ల అవినీతికి పాల్పడి



ప్రాజెక్టును నిర్వీర్యం చేశారని గాని ప్రస్తావించలేదు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రీడిజైనింగ్‌లో బ్యారేజీల నిర్మాణ స్థలం మారిందని, ప్రాజెక్టు మెయింటెనెన్స్ లోపాలు ఉన్నాయని, ఫలితంగా మేడిగడ్డలో పిల్లర్ కుంగిందని, మరో రెండు బ్యారేజీల్లో సీపేజీలు వచ్చాయని తెలిపింది. అంతేతప్ప అవినీతికి సంబంధించిన ప్రస్తావన ఎక్కడా చేయలేదు. దీంతో కాళేశ్వరంలో లేని అవినీతిని చూపించాలనుకున్న కాంగ్రెస్ పని కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లు అయింది. దీంతో కనీసం సీబీఐ అయినా ఆ లేని ఈకలు దొరకపట్టుద్దేమో అన్న ఆశతో రేవంత్‌రెడ్డి ఏకంగా తాను ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ నివేదికను పక్కనపెట్టి మరీ సీబీఐకి దర్యాప్తును అప్పగించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పడిందే కాళేశ్వరంలోని అవినీతి ఆరోపణల మీద. అలాంటి విచారణ కమిషన్ తన సుదీర్ఘ నివేదికలో ఎక్కడా అవినీతి ఆరోపణలకు ఆధారాలు చూపించలేకపోవడం ఇక్కడ ప్రధానమైన విషయం. వాస్తవానికి కమిషన్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ముందు కాంగ్రెస్ నేతలంతా 'నివేదిక సారాంశం' అంటూ.. కేసీఆర్ అవినీతికి ఆధారాలు దొరికాయని, లక్ష కోట్ల అవినీతి జరిగినట్టు కమిషన్ తేల్చిందని నానా హంగామా చేశారు. తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. తీరా కమిషన్ నివేదిక వారి చేతికి వచ్చేసరికి అసలు విషయం తెలిసి ఉంటుంది. అందుకే నివేదికపై అసెంబ్లీలో అర్ధరాత్రి చర్చ చేపట్టారు. సీబీఐ దర్యాప్తు పేరుతో కమిషన్ నివేదికను చెత్తబుట్టలో పడేశారు. నివేదికలో అవినీతికి ఆధారాలు ఎక్కడ చూపించారని బీఆర్ఎస్ అడుగుతుందన్న భయంతో మరుసటి రోజే అసెంబ్లీని నిరవధిక వాయిదా వేశారు. నీటిపారుదలరంగ నిపుణుడు వి.ప్రకాష్ ఇటీవల 'తెలంగాణ టుడే'కి ఇంటర్వ్యూ ఇచ్చారు. కమిషన్ ఎదుట విచారణకు తాను కూడా హాజరయ్యానని, కానీ తన అభిప్రాయాలను నివేదికలో ఎక్కడా పేర్కొనలేదని, ప్రాజెక్టులో లోపాలను వెతికే క్రమంలో విచారణ కమిషన్ కాళేశ్వరం అసలు లక్ష్యాలను విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పక్షపాత వైఖరితో వ్యవహరించి నివేదికను రూపొందించినట్టు ఉందని ఆయన వ్యాఖ్యానించారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఘోష్ కమిషన్‌ను నియమించలేదు. ఎలాగైనా, ఎక్కడో ఒక దగ్గర కాళేశ్వరంలో అవినీతి మూలాలు దొరకవచ్చేమో అన్న ఆశతో నియమించింది. 15 సార్లు దాని కాల పరిమితిని పొడిగించింది. అయినా కమిషన్ ఎక్కడా అవినీతి జరిగినట్టు ఆధారాలను పట్టుకోలేకపోయింది. లేని అవినీతిని జరిగిందని కుట్ర రాజకీయాలతో ప్రచారం చేసి ప్రజలను మోసం చేయాలని చూసిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ సమాజానికి కచ్చితంగా క్షమాపణ చెప్పాలి. కాదు.. అవినీతి జరిగినట్లు విచారణ కమిషన్ తేల్చిందని కాంగ్రెస్ నేతలు ఇంకా వాదిస్తే కమిషన్ నివేదికలో ఏ పేజీలో, ఏ పేరాలో కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారని కమిషన్ పేర్కొందో చూపించాలి.

# కలెక్టర్ టి.ఎస్.చేతన్ సహకారాన్ని మరువలేం.. పరిటాల శ్రీరామ్

కలెక్టర్ కు వీడ్కోలు పలికిన పరిటాల శ్రీరామ్

ఏ సమస్య ఉన్నా వెంటనే స్పందించే వారన్న శ్రీరామ్



పుట్టపర్తి : శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ గా పని చేసిన టి.ఎస్.చేతన్ సహకారాన్ని మరువలేమని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఆయన బదిలీపై వెళ్తున్న నేపథ్యంలో పుట్టపర్తిలోని క్యాంప్ కార్యాలయంలో శ్రీరామ్ కలిశారు. ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సన్మానం చేశారు. ఏడాది కాలంపైగా ఆయన జిల్లాకు విశేష సేవలందించారన్నారు. ధర్మవరం నియోజకవర్గం విషయంలో ఏ సమస్య ఉందని చెప్పినా.. ఆయన వెంటనే స్పందించే వారన్నారు. చాలా సార్లు పలు సమస్యలు మీద కలిసినప్పుడు ఆయన పలుకరించే తీరు.. ప్రజా సమస్యలపై స్పందించే తీరు ఎంతో బాధ్యతగా ఉంటుందన్నారు. ప్రతి నిత్యం అందుబాటులో ఉండే కలెక్టర్ గా చేతన్ నిలుస్తారన్నారు. ఆయన అందించిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేమన్నారు. అనంతరం శ్రీరామ్ కలెక్టర్ కు వీడ్కోలు పలికారు.

# వైసీపీ దుష్ప్రచారాలు నమ్మవద్దు.. ఎమ్మెల్యే పరిటాల సునీత

ఎన్టీఆర్ వైద్య సేవలు, మెడికల్ కళాశాలలు ప్రైవేటుపరం చేయడం లేదు

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత

మొత్తం 16మందికి రూ.10.72లక్షల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సునీత



అనంతపురం ? రాష్ట్రంలో కొత్త నిర్మించే మెడికల్ కళాశాలలను, ఎన్టీఆర్ వైద్య సేవల్ని ప్రైవేటు పరం చేస్తున్నారంటూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల్లోని మొత్తం 16మంది లబ్దిదారులకు 10లక్షల 72వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మెడికల్ కళాశాలల పేరుతో హడావుడి చేశారన్నారు. కానీ ఏ ఒక్కటి నిర్మించకుండా.. కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు పీపీపీ మోడల్లో మెడికిల్ కళాశాలల నిర్మాణం చేపడితే ప్రైవేటు పరం చేస్తున్నారంటూ ప్రచారం మెదలు పెట్టారన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవల్ని ప్రజలకు మరింత దగ్గర చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుంటే దానిపై కూడా విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...

# జిల్లా నూతన కలెక్టర్ గా ఓ.ఆనంద్ బాధ్యతల స్వీకరణ

అన్ని రంగాల్లో సమన్వయంతో జిల్లాని ముందుకు నడిపించేందుకు కృషి చేస్తా..

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, : అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ గా ఓ.ఆనంద్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కలెక్టరేట్ కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ కు డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్ పూల మొక్కలను అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఛాంబర్ కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ దేవుని పటానికి నమస్కరించారు. తదనంతరం నూతన జిల్లా కలెక్టర్ గా ఓ.ఆనంద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆ తరువాత పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పెన్న అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు ఆర్డీవోలు వసంత బాబు, శ్రీనివాస్, కేశవ నాయుడు, డీఎల్డిఓ విజయలక్ష్మి, కలెక్టరేట్ సెక్షన్ల సుపరింటెండెంట్లు యుగేశ్వరి దేవి రియాజుద్దీన్, వసంతలత, వివిధ శాఖల జిల్లా అధికారులు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు అనంతపురం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని, ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతపురం చాలా చరిత్ర



ఉన్న జిల్లా అని, ఇక్కడ రకరకాల సవాళ్లు ఉన్నాయని, రాయలసీమకు సంబంధించి కొంతవరకు నీటి, ఇతర సమస్యలు ఉంటాయని, ఇక్కడ హార్టికల్చర్, మైక్రో ఇరిగేషన్, తదితర రంగాల్లో మంచి పొటెన్షియల్ ఉంటుందని, ఇలాంటి విషయాలు అర్థం చేసుకున్న తర్వాత జిల్లాను ఏ మరింత ముందుకు తీసుకెళ్ళేలా కృషి చేస్తామన్నారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేయలేదని, రాయలసీమ జిల్లాల్లో మొదటిసారి పనిచేస్తున్నానని, జిల్లాని అర్థం చేసుకుని అందరిని సమన్వయం చేసి అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. నూతన జిల్లా కలెక్టర్ ని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు.

# అమరావతిపై జగన్ రివర్స్ డ్రామాలు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అమరావతి : రాజధాని అమరావతిపై జగన్ రివర్స్ డ్రామాకు తెరతీశారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకుని అమరావతిపై మరో జగన్నాటకానికి తెర తీశాడన్నారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఏరు దాటాక తెప్ప తగలేసే రకం జగన్ దన్నారు. 2019 ఎన్నికల సమయంలో అమరావతే రాజధాని అని, తన నివాసం ఇక్కడే ఉందని ప్రజలను నమ్మబలికాడన్నారు. అధికారంలోకి రాగానే, మాట మార్చేసి మూడు రాజధానులంటూ మూడు ముక్కలాటకు తెర తీశాడన్నారు. అయిదేళ్లలో ఏ ఒక్క ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా, రాజధాని లేని రాష్ట్రానిగా ఏపీని భ్రష్టు పట్టించాడరన్నారు. అమరావతిని స్మశానమని, మునిగిపోయే ప్రాంతమని చులకన చేసి జగన్ సహా వైసీపీ నాయకులంతా మాట్లాడారన్నారు. ఆంధ్రుల చిరకాల కలయిన అమరావతి కోసం భూములిచ్చిన రైతులను, మహిళలను పెయిడ్ ఆర్టిస్టులంటూ హేళన చేశారన్నారు. వారిని నిర్బంధాలకు గురిచేస్తూ, పోలీసులతో కొట్టించారన్నారు. జగన్ అరాచక పాలనతో విసిగిపోయిన యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఛీ కొట్టి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. నిన్నగాక మొన్న తన నీలి మీడియాలో అమరావతి వేశ్యల నగరమంటూ సభ్య సమాజం సిగ్గుపడేలా తప్పుడు మాటలు ఆడించారన్నారు. ఇన్ని విధాలా అమరావతిపై విషంకక్కిన జగన్..ఇపుడు రాజధానికి అనుకూలమంటూ చెప్పడం మరో జగన్నాటకానికి తెర తీయడమేనన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికిని కాపాడుకోడానికి జగన్ రెడ్డి ఆడుతున్న రివర్స్ డ్రామా అని మంత్రి సవిత మండిపడ్డారు. అయితే కాళ్లు పట్టుకోవడం, లేకుంటే జుట్టు పట్టుకోవడం జగన్ కు అలవాటేనన్నారు. జగన్ ఎన్ని రివర్స్ డ్రామాలు ఆడినా ప్రజలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, తమ కలల రాజధాని సాకారమవుతుందని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని మంత్రి సవిత స్పష్టం చేశారు.

# ఉర్రూతలూగించిన... వాజ్పాయ్ స్మారక క్రికెట్ సెమీ ఫైనల్స్.

ఆర్డిటి మైదానంలో వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నీ సెమీ ఫైనల్స్ ఉత్కంఠభరితంగా

హెూరాహెూరీగా సాగిన సెమీ ఫైనల్స్%

ప్రేక్షకులను ఉర్రూతలూగించిన మ్యాచ్‌లు.

క్రీడలు యువతలో క్రమశిక్షణ, ప్రతిభను వెలికితీస్తాయి.

క్రీడాకారులకు హరీష్ బాబు సందేశం.

గ్రామీణ యువత ప్రతిభకు వాజ్‌పాయ్ స్మారక టోర్నీ వేదికగా నిలుస్తుంది.

మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ కగ్గోలు హరీష్ బాబు.





ధర్మవరం ? ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి మైదానంలో శనివారం రోజు జరిగిన అటల్ బిహారి వాజ్ పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్%-%2 సెమీ ఫైనల్ పోటీలు ఉత్కంఠభరితంగా, హెూరాహెూరీగా కొనసాగాయి. క్రీడా ప్రియుల సమక్షంలో జరిగిన ఈ రెండు ముఖ్య పోరాటాలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. మొదటి మ్యాచ్‌లో డ్రాగన్ %-% లెవెన్స్ జట్టు మరియు గొట్లూరు జట్టు తలపడ్డాయి. ఈ పోరును బీరే కేశవ టాస్ వేసి ప్రారంభించారు. టాస్ అనంతరం ఆడిన డ్రాగన్ %-% లెవెన్స్ జట్టు 12 ఓవర్లలో 174 పరుగులు 4 వికెట్లు కోల్పోయి సాధించింది. ప్రత్యర్థిగా బరిలోకి దిగిన గొట్లూరు జట్టు మాత్రం 100 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి పరాజయం పాలైంది. చివరికి డ్రాగన్ %-% లెవెన్స్ జట్టు 74 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది 2 వ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో లక్ష్మీ నరసింహ %-% లెవెన్స్ జట్టు మరియు హిందూపూర్ హంటర్స్ జట్టు తలపడ్డాయి. ఈ పోరును బీజేపీ నాయకులు కృష్ణాపురం జమీర్ టాస్ వేసి ప్రారంభించారు. ముందుగా ఆడిన లక్ష్మీ నరసింహ %-% లెవెన్స్ జట్టు 12 ఓవర్లలో 103 పరుగులు 4 వికెట్లు కోల్పోయి నిలిచింది. అయితే ప్రత్యర్థి హిందూపూర్ హంటర్స్ జట్టు కేవలం 7 ఓవర్లలోనే 108 పరుగులు 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఫలితంగా హిందూపూర్ హంటర్స్ జట్టు 8 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఈ రెండు మ్యాచ్‌లలో విశేష ప్రతిభ కనబరిచిన ఏం. ప్రశాంత్ రెడ్డి (డ్రాగన్ %-% లెవెన్స్) మరియు అయాజ్ (హిందూపూర్ హంటర్స్)లకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పురస్కారాలు దక్కాయి. ఈ జ్ఞాపికలను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ హనుమంతప్ప, బీజేపీ నాయకులు కృష్ణాపురం జమీర్ లు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ..... క్రీడలు యువతలో క్రమశిక్షణ, పోటీ తత్వం, ఆరోగ్యవంతమైన జీవనశైలి కోసం ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. అటల్ బిహారి వాజ్ పాయ్ స్మారక టోర్నమెంట్ వంటి పోటీలు గ్రామీణ ప్రాంతాల యువత ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ హనుమంతప్ప, కోచ్ రాజశేఖర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంక నాగార్జున, శ్యామ్ రావు, బీరే కేశవ ఎర్రజోడు లోకేష్, సొమ్లా నాయక్, జూటూరు వెంకటేష్, పెద్దకోట్ల ఆనంద్, కుంచెపు నారప్ప, తదితరులు పాల్గొన్నారు.

# చేనేతల అభివృద్ధికి... సత్యన్న సహకారం మరువలేనిది.

దేశానికే ఆదర్శంగా చేనేతలు నిలవాలి!

వారి అభివృద్ధి మా లక్ష్యం.

ధర్మవరం చేనేతల కోసం కాంచీపురం స్టడీ టూర్ ప్రారంభం.

మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలపై

45 మంది చేనేతల అధ్యయన యాత్ర.

చేనేతల అభివృద్ధికి బస్సు సహా

అన్ని సౌకర్యాలు మంత్రి సత్యకుమార్ ఏర్పాటు.

మా చేనేతల భవిష్యత్తు మెరుగుపరచడమే మా ధ్యేయం.

చేనేతల అభివృద్ధి మా లక్ష్యం %-% ధర్మవరం నుండి దేశానికి ఆదర్శం చూపిస్తాం.

మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ కగ్గోలు హరీష్ బాబు.





ధర్మవరం **సెప్టెంబర్ 13 నేషనలిస్ట్ హబ్ న్యూస్** : ధర్మవరం చేనేతలకు మరొక గొప్ప అవకాశాన్ని అందిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు 45 మంది చేనేతకారులు కాంచీపురం హ్యాండ్‌లూమ్ క్లస్టర్ స్టడీ టూర్ కోసం శుక్రవారం రాత్రి బయలుదేరారు. ఈ స్టడీ టూర్ ద్వారా చేనేతకారులు కొత్త సాంకేతికతలు, మార్కెట్ ధోరణులు, డిజైన్ వైవిధ్యం మరియు ఉత్పత్తి పద్ధతులను నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ధర్మవరం చేనేత పరిశ్రమను మరింత అభివృద్ధి చేయడానికి ఉపయోగపడనుంది. ఈ పర్యటనలో చేనేతలతో పాటు హ్యాండ్‌లూమ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ రామకృష్ణ కూడా పాల్గొంటున్నారు. చేనేతకారులు ఎటువంటి ఇబ్బంది లేకుండా పర్యటన చేయడానికి బస్సు సహా అన్ని సౌకర్యాలను మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా ఏర్పాట్లు చేశారు. ధర్మవరం కొత్తపేట అంజనేయస్వామి గుడి వద్ద నుంచి బస్సును మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.....ధర్మవరం చేనేతలకు త్వరలో ప్రారంభమయ్యే మెగా హ్యాండ్‌లూమ్ క్లస్టర్ అభివృద్ధికి ఈ స్టడీ టూర్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. కాంచీపురం హ్యాండ్‌లూమ్ క్లస్టర్‌లో జరుగుతున్న ఆధునిక విధానాలను పరిశీలించి, అక్కడి అనుభవాన్ని సొంతం చేసుకుని, ఇక్కడి చేనేత పరిశ్రమను బలోపేతం చేయాలని మంత్రి సూచించారు. తిరిగి వచ్చిన తరువాత, మంత్రి స్వయంగా చేనేతలతో సమావేశమై, వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకుని, ధర్మవరం హ్యాండ్‌లూమ్ రంగ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తారు అని హరీష్ బాబు అన్నారు. ధర్మవరం చేనేతలకు కొత్త దిశగా మార్గనిర్దేశం చేయగల ఈ టూర్, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తూ చేనేత రంగ పునరుజ్జీవనానికి తోడ్పడనుంది అని హరీష్ బాబు పేర్కొన్నారు.

# ఉద్యోగులకు ఐ. ఆర్ 30% ప్రకటించాలి.

ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయినా ఉపాధ్యాయులకు, ఉద్యోగస్తులకు సమస్యలు పరిష్కారం కాలేదు.

12వ పిఆర్సి వెంటనే ప్రకటించి, ఐ. ఆర్ఇవ్వాలి.

పెండింగ్ లో ఉన్న 4 డి. ఏ. వెంటనే ప్రకటించాలి.

హరీష్ బాబుకు మెమోరాండం సమర్పించిన ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం.



ధర్మవరం : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ధర్మవరం మండల శాఖ మరియు పట్టణ శాఖల ఆధ్వర్యం లో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు 3 వ రోజు స్థానిక శాసనసభ్యులు మరియు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అందుబాటులో లేనందున నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు కి మెమోరాండం సమర్పించడమైనది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు బి కే ముత్యాలప్ప మరియు ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సానే రవీందర్ రెడ్డి, కే. బలరాముడు మాట్లాడుతూ..... ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కాలం పూర్తి అయినా ఉపాధ్యాయ, ఉద్యోగస్థులు సమస్యలు పరిష్కారం చేయక పోవడం దురదృష్టకరం అన్నారు. 12 వ పి ఆర్ సి వెంటనే ప్రకటించి, ఐ. ఆర్ ఇవ్వాలి. పెండింగ్ లో ఉన్న 4 డి. ఏ. లను వెంటనే ప్రకటించాలి. సి పిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేయాలి. అన్ని రకాల పెండింగ్ బిల్లు చెలించాలి. ఈహెచ్ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచాలి, అసిస్టెంట్ బుక్స్ విధానం రద్దు చేయాలి అన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసులు ధర్మవరం మండల పట్టణ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివానంద, ఈశ్వరయ్య, గోపి, అంజి నాయక్, బత్తలపల్లి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపాల్ నాగశేషు, చెన్నైకొత్తపల్లి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ..... అన్ని వర్గాలకు న్యాయంచేస్తున్న ఉద్యోగస్తుల సమస్య లు పరిష్కారం చేయక పోవడం అన్యాయం అన్నారు. వెంటనే సమస్య లు పరిష్కారం చేయాలిని లేకపోతే దశలవారీగా ఉద్యమం చేస్తామన్నారు. అనంతరం మంత్రి సిబ్బందికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమం లో జెన్నే నాగప్ప, గోపాలకృష్ణ, మారెప్ప, నరసింహులు, బయన్న, వాసుకుమార్,శంకర్ నారాయణ,హేమంత్, బాలయ్య, జగదీష్, రవికుమార్, చంద్రుడు, చంద్రశేఖర్, లోకేష్, ఆదినారాయణ, నరసింహమూర్తి, భాస్కర్ మరియు ఏపీటీఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం : జిల్లా అభివృద్ధికి ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. గత కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఆయా శాఖల పరిధిలో వచ్చిన సమస్యలకు సంబంధించిన వివరాలను తెలపాలన్నారు. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తే తప్ప పరిష్కారం కాదు అనే సమస్యలను తెలపాలని సూచించారు. జిల్లాలో యూరియాకు సంబంధించి రోజు ఎంత డిమాండ్ ఉంది, ప్రస్తుతం సాగు జరుగుతోందా, రోజు ఎంత అవసరమవుతుంది, రైతు సేవ కేంద్రాలు పిఎసిఎస్ సొసైటీల ద్వారా యూరియాను అందిస్తున్నారా, వ్యవసాయ, ఉద్యాన శాఖల పరిధిలో సచివాలయాలలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు ఎంతమంది ఉన్నారు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సత్యసాయి త్రాగునీటి పథకంకు సంబంధించిన సమస్యలు ఏమున్నాయి, ప్రస్తుతం అమలు జరుగుతోందా అంటూ అడిగి తెలుసుకున్నారు. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల గురించి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, తదితరులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన నోట్స్ శనివారంలోపు తయారుచేసి ఆయా శాఖల అధికారులు అందించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, సీపీఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిపిఓ నాగరాజు నాయుడు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డీఈవో ప్రసాద్ బాబు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఎన్ఐసి డీఐవో రవిశంకర్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, హార్టికల్చర్ డీడి ఉమాదేవి, ఏటీఎంఐపి పిడి రఘునాథ్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మనాయక్, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిటిసి వీర్రాజు, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, ఐసిడిఎస్ పిడి నాగమణి, జిల్లా మిషన్ వాత్సల్య %ఢ% మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా.బి.ఎన్ శ్రీదేవి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలను పారదర్శకంగా ముందుకు తీసుకెళ్తాం

జిల్లా కలెక్టర్ గా ఏ. శ్యాం ప్రసాద్ పదవి బాధ్యతలు స్వీకరణ



పుట్టపర్తి, : ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో ప్రభుత్వ సేవలను పారదర్శకంగా ముందుకు తీసుకెళ్లి జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో నూతనంగా జిల్లా కలెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను పలువురు అధికారులు, సిబ్బంది పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలిసిన మీడియా విలేకరులతో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ తాను పార్వతీపురం మన్యం జిల్లా నుండి కలెక్టర్ గా బదిలీ అయి శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించానన్నారు. సత్యసాయి జిల్లాతో తనకు అవినాభావ సంబంధం ఉందని, తన కుమార్తె విద్యాభ్యాసం కూడా ఇదే ప్రాంతంలో జరిగిందన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో రాబోయే వంద సంవత్సరాల శ్రీసత్య సాయిబాబా జన్మదినోత్సవ వేడుకలను కూడా విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. కర్ణాటక రాష్ట్రానికి సమీపంలో ఉండి వెనుకబడిన శ్రీసత్యసాయి జిల్లాను అన్ని విధాల ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. వ్యవసాయ ఆధారిత జిల్లా అయిన సత్య సాయి జిల్లాలో పారిశ్రామిక రంగానికి కూడా ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లాలో పరిశుభ్రత, నీటి సరఫరా, విద్యుత్, జల సంరక్షణ, ఆరోగ్యము విద్య తదితర ప్రధానమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మరింత సమర్థంగా అమలు చేసి ప్రజలకు చేరవేయడమే తన ముఖ్య లక్ష్యంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు, అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తూ పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తానని కలెక్టర్ తెలిపారు. ప్రతి పౌరుడికి అవసరమైన సేవలను త్వరితగతిన అందించేందుకు కృషి చేస్తామని, సేవాభావంతో, పారదర్శకంగా పని చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులను, సిబ్బందిని పరిచయం చేసుకుని, పరిపాలనను సమర్థంగా నడిపేందుకు అందరూ సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇంఛార్జి డిఆర్ఓ రామసుబ్బయ్య, ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వివిఎస్ శర్మ, ఆనంద్ కుమార్, జిల్లా అధికారులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుష్క ఇకనైనా జాగ్రత్త పడుతుందా?



సౌత్ సినిమాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న హీరోయిన్లలో అనుష్క శెట్టి కూడా ఒకరు. అలాంటి అనుష్క నుంచి తాజాగా వచ్చిన సినిమా ఘాటీ. ఫస్ట్ షో నుంచే ఈ సినిమాకు మిక్డ్స్ రెస్పాన్స్ రావడంతో బాక్సాఫీస్ వద్ద ఘాటీ డిజాస్టర్ గా నిలిచింది. దానికి తోడు ప్రమోషన్స్ కూడా గట్టిగా చేయకపోవడంతో ఈ సినిమాకు సరైన ఓపెనింగ్స్ కూడా దక్కలేదు. మొదటి నుంచే అనుష్కకు ఇండస్ట్రీలో చాలా మంచి క్రేజ్ ఉంది. ఆమె క్రేజ్, స్టార్ స్టేటస్ ను చూసే మేకర్స్ ఆమెతో లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేయడానికి ముందుకొస్తారు. ఆమె కూడా అదే నమ్మకంతో ఫీమేల్ సెంట్రిక్ మూవీస్ చేస్తూ వస్తున్నారు. కానీ ఘాటీ సినిమా విషయంలో అనుష్కపై చాలానే కామెంట్స్ వినిపించాయి. సినిమాలో ఆమెను స్లిమ్ గా చూపించడానికి భారీగా గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్ ను వాడారని ఫ్యాన్స్ కమెంట్ చేశారు. ఆ వీఎఫ్ఎక్స్ ఆడియన్స్ కు సినిమాపై చికాకుని కూడా తెప్పించడంతో ఘాటీకి మంచి రెస్పాన్స్ రాలేదు. దాంతో పాటూ కొందరు ఫ్యాన్స్ అనుష్కను ప్రెస్‌మీట్స్ కు, ప్రమోషన్స్ కు రాకపోవడాన్ని కూడా తప్పుబడుతున్నారు. అనుష్కకు ఫ్లాపులున్నప్పటికీ, ఈ రోజుకీ అరుంధతి, భాగమతిలోని ఆమె స్క్రీన్ ప్రెజెన్స్, యాక్టింగ్ ను ఆడియన్స్ గుర్తు చేసుకుంటూనే ఉన్నారు. అయితే అనుష్క ఇంతకుముందులా తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలంటే మంచి కథలను ఎంచుకుని వాటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత కొంతకాలంగా ఆమె ఎక్కువగా యువి క్రియేషన్స్ బ్యానర్ లోనే చాలా లిమిటెడ్ గా సినిమాలు చేస్తూ వస్తున్నారు. స్క్రిప్ట్స్ విషయంలో అనుష్క మరిన్ని జాగ్రత్తలు తీసుకోవడంతో పాటూ పలు బ్యానర్లలో సినిమాలు చేయాలని, అప్పుడే మంచి సినిమాలొచ్చే అవకాశముందని అంటున్నారు. దాంతో పాటూ ప్రమోషన్స్ లో కూడా అనుష్క పాల్గొనాలని, లేకపోతే ఆడియన్స్, ఫ్యాన్స్ కు ఆమెతో కనెక్షన్ తగ్గే ప్రమాదముందని భావిస్తున్నారు. థియేటర్లలో, ఓటీటీల్లో లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు మంచి డిమాండ్, క్రేజ్ ఉన్న నేపథ్యంలో అనుష్క కాస్త జాగ్రత్తగా వ్యవహరించి సినిమాలను లైన్ లో పెడితే తిరిగి ఫామ్ లోకి వచ్చే వీలుంది. మరి సినిమాల విషయంలో అనుష్క ఏం ఆలోచిస్తున్నారో చూడాలి.


## 'లిటిల్ హార్ట్స్' మౌళి కామెంట్స్.. ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ బన్నీ వాస్!



90స్ బయోపిక్ తో మంచి క్రేజ్ సంపాదిం చుకున్న యువ నటుడు తనూజ్ మౌళి ఇప్పుడు లిటిల్ హార్ట్స్ మూవీతో సూపర్ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. దీంతో సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా మౌళి పేరే వినిపిస్తోంది. అయితే రీసెంట్ గా మేకర్స్ ఏర్పాటు చేసిన లిటిల్ హార్ట్స్ సక్సెస్ మీట్ లో మౌళి చేసిన పనికి నిర్మాత బన్నీ వాస్ ఉలిక్కిపడి మళ్లీ మామూలు మోడ్ లోకి వచ్చారు. అసలేం జరిగిందంటే? సక్సెస్ మీట్ లో మూవీ టీమ్ కు ముందు థ్యాంక్స్ చెప్పిన మౌళి.. ఆ తర్వాత ఆడియన్స్ గురించి మాట్లాడాంటూ పిచ్చోళ్లా మీరు అంటూ స్టార్ట్ చేశాడు. దీంతో వెనుక ఉన్న బన్నీ వాస్..

ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఏమైనా వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేస్తారోమోనని భయపడినట్లు కనిపించారు. కానీ ఆ తర్వాత ఒక మంచి సినిమా వస్తే ఇంత సపోర్ట్ చేస్తారా.. అసలు ఎక్స్పెక్ట్ చేయలేదని అని మౌళి అన్నాడు. దీంతో వెంటనే ఊపిరి పీల్చుకుని బన్నీ వాస్.. ఫుల్ గా నవ్వేశారు. పక్కనే ఉన్న శివాని కూడా అలానే ఫీల్ అయ్యారు. అయితే ఆ తర్వాత మంచి సినిమా తీశామని తెలుసని, ఫస్ట్ వీక్ లో కొందరు వస్తారని, ఆ నెక్స్ట్ వారం సినిమా బాగా ఆడుతుందని అనుకున్నామని తెలిపాడు మౌళి. అలాగే అంతా ప్రిపేర్ అయ్యామని చెప్పాడు. మంచి సినిమాకు సపోర్ట్ చేస్తారని మరోసారి రుజువైందని, రెండు వారాలు మాత్రమే చిత్రం ఉంటుందేమో అనుకున్నామని తెలిపారు. ప్రేక్షకులు థియేటర్ కు వస్తారో, లేదో అని చాలా భయపడ్డామని చెప్పారు. మొదటిరోజే రూ. 2 కోట్లకు పైగా వసూలు చేసిందని, అది సినిమా బడ్జెట్ కంటే ఎక్కువని చెప్పారు. పిచ్చోళ్లయ్యాం మేమంతా అని అన్నారు. సాయి మార్తాండ్ మంచి సినిమా తీశారని, కొన్ని వారాల పాటు సినిమా ఆడుతుందని తెలిపారు. ఈ వారంలో ఎన్నిసార్లు ఎమోషనల్ అయ్యానో తనకే తెలియదని అన్నారు. ఎంత ప్రేమ చూపించారోనని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా సినిమా బాలేదంటే చాలు.. నెటిజన్లే వాళ్లను గట్టిగా ఏసుకుంటున్నారని గుర్తు చేశారు. ఇండస్ట్రీలో చాలామంది సినిమా సపోర్ట్ చేస్తూ పోస్ట్ లు పెడుతున్నారని, ఫోన్లు చేస్తున్నారని తెలిపారు. బండ్ల గణేశ్ అన్నకు, రవితేజ గారు, నాని గారు అందరికీ థాంక్స్ అని చెప్పారు. తాను ఈ వారమంతా గాల్లో తేలుతూనే ఉన్నానని, కిందకు దిగనని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇంకా కష్టపడతానని అందరికీ మాట కూడా ఇచ్చారు.

## 'ఓజీ'.. పవన్ కళ్యాణ్ ప్లాన్ ఇలా..



: టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమా రిలీజ్ కు రంగం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ముంబై బ్యాక్ డ్రాప్ తో గ్యాంగ్ స్టర్ డ్రామాగా గ్రాండ్ గా రూపొందుతున్న ఆ సినిమాలో పవన్ పవర్ ఫుల్ రోల్ లో కనిపించనున్నారు. ఓజాస్ గంభీరగా ఓజీలో సందడి చేయనున్నారు. అయితే ఓజీతో పవర్ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంటారని అంతా ఇప్పటికే ఫిక్స్ అయ్యారు. ఎందుకంటే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. వేరే లెవెల్ లో హైప్ క్రియేట్ అయ్యి ఉంది. దీంతో పవన్ ఖాతాలో హిట్ పక్కా అని అంటున్నారు. రీసెంట్ గా హరిహర వీరమల్లుతో నిరాశపరిచిన ఆయన.. ఇప్పుడు కంబ్యాక్ ఇస్తారని చెబుతున్నారు. అదే సమయంలో వీరమల్లు మూవీకి తనవంతుగా ప్రమోట్ చేసిన ఆయన.. ఇప్పుడు ఓజీ విషయంలో ఏం చేస్తారోనని అంతా మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా సినిమాపై ఇప్పటికే భారీ హైప్ ఉండగా.. పవన్ ప్రమోషన్స్ లో పాల్గొంటే ఇంకా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పటికే మేకర్స్ తో పవన్ మాట్లాడారట. తాను మూడు రోజుల పాటు సినిమాను ప్రమోట్ చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో మేకర్స్.. ప్రణాళిక సిద్ధం చేసినట్లు సమాచారం. అయితే మేకర్స్.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ తో పాటు గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ప్లాన్ చేస్తున్నారు. దీంతో ట్రైలర్ లాంఛ్ కు పవన్ అటెండ్ అవుతారని తెలుస్తోంది. ప్రీ రిలీజ్ ఈవెంట్ కు డౌటేనని టాక్. అయితే ఆ ఈవెంట్ కు మెగాస్టార్ చిరంజీవి వస్తారని వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో మీడియాకు వరుస ఇంటర్వ్యూలను పవన్ ఇవ్వనున్నారని ప్రచారం జరుగుతోంది. వీరమల్లు టైమ్ లో కూడా అనేక మీడియాలతో మాట్లాడారు. ఇప్పుడు కూడా అలాగే చేయనున్నారని టాక్ వినిపిస్తోంది. కానీ ప్రణాళిక గురించి బయటకు రాలేదు. కాగా, ఓజీ విషయానికొస్తే.. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై డీవీవీ దానయ్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. తమన్ మ్యూజిక్ అందిస్తుండగా.. యంగ్ బ్యూటీ ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్ గా నటిస్తున్నారు. శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, సిరి లెళ్ల తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. దసరా కానుకగా సెప్టెంబర్ 25వ తేదీన గ్రాండ్ గా రిలీజ్ కానుందీ చిత్రం.

వాడుకోలేక పోయింది. రీసెంట్ గా ఎన్నో అంచనాలు, ఆశలు పెట్టుకుని చేసిన పరదా సినిమా కూడా ఆడియన్స్ ను మెప్పించలేక పోయింది. దీంతో ఇప్పుడు తన ఆశలన్నింటినీ అనుపమ కిష్కింధపురి పైనే పెట్టుకుంది. రిజల్ట్

## ఆడవాళ్లు రిస్క్ తీసుకోవాల్సిందే!



కెరీర్ గురించి మాట్లాడిన ప్రతీ సారీ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత అందరిలోనూ ఆసక్తిని కలిగిస్తూ ఉంటారు. సినీ ఇండస్ట్రీలో 15 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సమంత తాజాగా ఓ వీడియోను షేర్ చేస్తూ ఆ వీడియోలో పలు ఇంట్రెస్టింగ్ విషయాల గురించి ప్రస్తావించారు. సమంత తన కెరీర్లో ఎన్నో సక్సెస్‌లు, ఫెయిల్యూర్లు, కష్టాలు, సవాళ్లు ఎదుర్కొని స్ట్రాంగ్ గా నిలిచారు.

స్టార్‌డమ్ పర్మినెంట్ కాదు

అయితే తాజాగా సమంత షేర్ చేసిన వీడియోలో తన కెరీర్లో కొత్త ఛాప్టర్ మొదలైందని, ఆ జర్నీ ద్వారా ఇతరులకు స్ఫూర్తిని ఇవ్వాలని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు. స్టార్‌డమ్ అనేది పర్మినెంట్ కాదని, నటీనటుల లైఫ్ లో నేమ్, ఫేమ్ కొంత కాలం మాత్రమే ఉంటాయని, ఒకానొక దశలో ఆడియన్స్ కొత్త మొఖాలను స్వాగతిస్తూ, కొత్త తరహా కథలపై ఇంట్రెస్ట్ చూపిస్తారన్నారు.

నా సక్సెస్ ఎంతో మందికి ఆదర్శం

ఆ టైమ్ ను గుర్తించి, తమను తామెలా మార్చుకుని, తమ ఎఫెక్ట్ ను సమాజంపై ఎలా చూపిస్తారనేదే అసలైన సక్సెస్ అని సమంత చెప్పారు. ఇండస్ట్రీలో హీరోయిన్ల జర్నీ ఎక్కువ కాలం ఉండదని, అవకాశాలు కూడా చాలా తక్కువగానే వస్తాయని చెప్పిన మాట ఆమె సొంత అనుభవంతో చెప్పినదే. అయినప్పటికీ, తాను అందుకున్న సక్సెస్‌లు ఎంతోమంది ఆదర్శంగా నిలుస్తాయని సమంత చెప్పారు.

అలాంటి వాళ్లే సక్సెస్ అవుతారు

స్టార్ గా ఉన్నప్పుడు కొందరికి స్ఫూర్తిగా ఉండటం, కనీసం ఒకరికి అయినా మార్గదర్శకురాలిగా ఉండగలగడం నిజమైన సంతృప్తినిస్తుందని సమంత పేర్కొన్నారు. ప్రతీ మహిళా ధైర్యంగా ముందుకు అడుగు వేయాలని, ఏ విషయంలోనైనా ఎలాంటి భయం లేకుండా రిస్క్ తీసుకునే మహిళలే సక్సెస్ అవుతారని తాను కచ్చితంగా చెప్పగలనని అంటున్నారు సమంత. దూరదృష్టి, కెరీర్ పై ప్లానింగ్ ఉన్న ప్రతీ మహిళా బయటకు వచ్చి తన ఆలోచనలను షేర్ చేసుకోవాలని, ప్రస్తుత ప్రపంచం వారి లీడర్‌షిప్‌నే కోరుకుంటుందని సమంత చెప్పారు. ఓ వైపు సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తూనే మరోవైపు ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పేరిట సొంత బ్యానర్ ను స్థాపించిన సమంత, మొదటి సినిమాగా శుభం ను నిర్మించి

## ఈ సారైనా అనుపమ కోరిక తీరుతుందా?

: ఒక సక్సెస్ జీవితాన్నే మార్చేస్తుంది. ఈ మాట ఎవరూ ఊరికే అనలేదు. సెలబ్రిటీలకు కూడా ఇది మినహాయింపేమీ కాదు. ఒక సినిమా సక్సెస్ అయితే దాని తాలూకా క్రేజ్ తో ఎన్నో అవకాశాలొచ్చి, దాని ద్వారా కెరీర్లో ముందుకు వెళ్లే అవకాశం దక్కుతుంది. అందుకే ఏ కారణంతోనైనా, ఎవరికైనా అల్టిమేట్ గా కావాల్సింది సక్సెస్ మాత్రమే. ఆ సక్సెస్ కోసం సినీ ఇండస్ట్రీలోని సెలబ్రిటీలు ఎంతో కష్టపడుతూ ఉంటారు. అనుపమ టార్గెట్ టాలీవుడ్..

కొన్నిసార్లు వారి కష్టానికి తగ్గ ప్రతిఫలమొస్తే మరికొన్ని సార్లు వారు ఆశించని ఫలితం రాకుండా నిరాశ ఎదురవుతూ ఉంటుంది. అయితే ఇప్పుడు అనుపమ పరమేశ్వరన్ కూడా అలాంటి పరిస్థితుల్లోనే ఉంది. అమ్మడు ప్రస్తుతం పలు భాషల్లో సినిమాలైతే చేస్తున్నారు కానీ తన టార్గెట్ మాత్రం మొత్తం టాలీవుడ్ పైనే ఉంది. కానీ అనుపమ మరికొన్నాళ్ల పాటూ టాలీవుడ్ లో కంటిన్యూ అవాలంటే ఆమెకు అర్జెంటుగా తెలుగులో ఓ సక్సెస్ కావాలి. విష్ణు పోస్ట్ చూశారా?

టిల్లూ స్క్వేర్ సక్సెస్‌ను వాడుకోలేకపోయిన అనుపమ ఒకప్పుడు టాలీవుడ్ లో వరుస అవకాశాలు అందుకున్న అనుపమకు ఇప్పుడు హిట్ తప్పనిసరి. సిద్దు జొన్నలగడ్డతో కలిసి చేసిన టిల్లు స్క్వేర్ సినిమా మంచి సక్సెస్ అయినప్పటికీ అనుపమ ఆ హిట్ ను సరిగా కిష్కింధపురి రూపంలో అనుపమకు మంచి సక్సెస్ దక్కితే టాలీవుడ్ లో అమ్మడికి మరిన్ని అవకాశాలొచ్చే వీలుంది. ప్రస్తుతం అనుపమ చేతిలో ఏ తెలుగు సినిమా లేదు. తమిళ, మలయాళ సినిమాలు మాత్రమే ఆమె చేతిలో ఉన్నాయి. ఒకవేళ కిష్కింధపురితో కూడా అనుపమకు బ్రేక్ దక్కకపోతే ఇక అమ్మడు వేరే భాషలకే పరిమితం కావాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే అనుపమకు కిష్కింధపురి సక్సెస్ కీలకంగా మారింది. ఈ సినిమాలో అనుకి మంచి క్యారెక్టర్ దక్కిందంటున్నారు మరి రిజల్ట్ ఎలా ఉంటుందో చూడాలి.

